RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 281 పేజీలు - 08 బుధవారం 03 సెప్టెంబర్ 2025

## జూబ్లీహిల్ ఓటర్ల ముసాయిదా
# జాబితా విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 02:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు-చేసినట్లు- సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.



## సవాళ్లు ఎదురైనా..భారత్
# 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**


2లో

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

**పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం**

**ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు**


2లో

## గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా
# ఆంధ్రప్రదేశ్

**నదుల అనుసంధానంతో రవాణా సులభతరం**

**రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి**

**బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి**

**పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి**

**ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు**



**తొలి అక్షరం/విశాఖపట్నం, సెప్టెంబర్ 02:** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిగతా2లో...



**ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి**

**వైఎస్ బాటలోనే తాము ముందుకు వెళుతున్నా**

**వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేస్తాం**

**వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్**

**సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత**

## ఉచిత విద్యుత్ అంటే
# వైఎస్

**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 02:** రైతులకు ఉచితవిద్యుత్ అందించా లన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు మిగతా2లో...

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్2:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద మిగతా2లో...



## ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా
# సిబిఐకి నో

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్2:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ మిగతా2లో...

## 5వేలమంది విఆర్‌వోలకు
# నియామక పత్రాలు

**- 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్2:** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయ నున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికాఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి
# అడ్డంకులు

**రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక**

**వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిసి నివాళి**



**తొలి అక్షరం/హైదరాబాద్, 2:** గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. గాంధీ భవన్‌లో మిగతా2లో...


2లో

# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల
# యూరియా

**సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ**

**5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి**

**అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు**



**తొలి అక్షరం/హైదరాబాద్, 2:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, మిగతా2లో...

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02: ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివే శారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తు న్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూధియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్



తొలి అక్షరం/హైదరాబాద్ : సెప్టెంబర్ 02: ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్‌ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.కవిత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. పార్టీ లైన్ దాటి కవిత పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నారని గతంలో ఆమె వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కూడా బహిరంగ విమర్శలు చేశారు. తాజాగా కాళేశ్వరం రిపోర్టుపై స్పందిస్తూ.. హరీశ్‌రావు, సంతోష్ రావుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి పేజీ తరువాయి)



వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ**

తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02: ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోదీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించ డానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

తొలి అక్షరం/హైదరాబాద్ : సెప్టెంబర్ 02: లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# గొర్రెలు మేకలకు నట్టల మందుతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు అందజేయాలి

- గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్
- మాటేడు పోలేపల్లి గ్రామాలలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం)సెప్టెంబర్ 2:** గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు మందులు ప్రభుత్వం పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి ఎం పి ఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మాటేడు పోలేపల్లి గ్రామాల సొసైటీ అధ్యక్షులు బొల్లం వెంకన్న, పెద్దబోయిన రామ్మూర్తి ల ఆధ్వర్యంలో జి ఎం పి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గతంలో వెటర్నరీ హాస్పటల్లో అన్ని రకాల మందులు వ్యాక్సిన్లు అందజేసేవారని ప్రస్తుతం గొర్రెలు మేకలకు ఎలాంటి మందులు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్ల కాపర్లు గొర్రెలు మేకలకు మందులు కొనలేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ప్రభుత్వం స్పందించి అన్ని రకాల మందులు అందజేసి గొర్ల కాపరులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, గజ్జి యాకయ్య, బొల్లం సాయికుమార్, బొల్లం లింగయ్య, బొల్లం రాములు, ఉప్పలయ్య, విష్ణు, రాకేష్ పాల్గొన్నారు.

# ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2 :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99లో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉన్నందున జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే కాంప కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగినది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి వన్ పాయింట్ కు తగ్గించాలని అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రూపొందిస్తామని హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో నీరటి మహేశ్, చిట్టిమల్ల గోపి,ఎనమాల మనోజ్ రవి,అనిల్,లక్ష్మణ్, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వైయస్సార్ ముఖ్యమంత్రి కాగానే రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు తొలి సంతకం చేశాడని, రైతుల సంక్షేమం కోసం కృషి చేశాడని, ఫీజు రియంబర్స్ మెంట్,108, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాలుఅమలు చేశాడని,రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, గుండాల నర్సయ్య,కొమరయ్య, గంజి దేవేందర్ రెడ్డి,కల్లూరి కుషాల్, బాలకృష్ణ,వెలుగు మహేశ్వరి, జలీల్, చిదిరాల రవి, వెంకన్న నాయక్, జాటోత్ సురేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఎంపీడీవో పరిధిలో గల 46 గ్రామపంచాయతీల వార్డ్ ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రచురణ : ఎంపీడీవో శేషగిరి శర్మ



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 2:** రానున్న పంచాయతీ ఎలక్షన్స్, మండల ప్రాదేశిక పరిషత్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాడు మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో, 46 జీపీ లలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహ ణ కొరకు గ్రామ పంచాయతీల వార్డు ఫోటో ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల జాబితాను తుది ప్రచురణ చేయడం జరిగిందని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్ 2:** జడ్చర్ల–కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి– అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ లినారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు.

# విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 2:** మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం బొమ్మ కంటి సతీష్ నవ్య, బొమ్మ కంటి వెంకన్న సరిత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మెంబర్లతో కలిసి మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాజు, అనిల్, హరికృష్ణ,గణేష్,రాకేష్, శివ, వంశీ, బొమ్మకంటి గణేష్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు

# బీరప్ప మృతదేహానికి నివాళు లర్పించిన టిఆర్ఎస్ నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** తెలంగాణ ఉద్యమ నేత ఆళ్ల బాలకృష్ణ ఆళ్ల హరికృష్ణ తండ్రి ఆళ్ల బిక్షప్ప రామన్నపేట పట్టణ కేంద్రంలో చనిపోవడం జరిగింది వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివదేవానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందిఅలాగే రామన్నపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు నర్రా అండాలు సమీప బంధువు కుంచ భారతమ్మ మరణించగా వారి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది నివాళులర్పించిన వారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే చాంద్ నాయకులు ఆళ్ళ సంతోష్ మాంద్ర సత్యం బెడిద లింగస్వామి వెంకటేశం తదితరులు పాల్గొనడం జరిగింది

# మండల నూతనవిద్యాశాఖ అధికారి భూక్య రవికుమార్‌ని సన్మానించినసెయింట్ ధెరిస్సా విద్యాసంస్థల అధినేత చల్లా మమత -యాకుబ్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతన మండల విద్యాశాఖ అధికారి గా భూక్య రవికుమార్ నియమితులైనారు. వీరు ప్రస్తుతం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చంద్రుగొండ యందు పిజి హెచ్ ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు నెక్కొండ మండలం నోడల్ ఆఫీసర్ గా నియమించబడ్డారు. వీరి యొక్క ఫస్ట్ అపాయింట్మెంట్ 17. 10.2002 పి జి హెచ్ ఎం గా ప్రమోషన్, 31.1.2009న జరిగింది. నోడల్ ఆఫీసర్గా 21. 9. 2023న నియామకాలు జరిగినవి. ప్రస్తుతము మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీకున్న మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా విద్యాసంస్థల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చల్లా మమత–యాకూబ్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, ముత్తినేని రమేష్, ఊడుగుల శ్రీకాంత్ గౌడ్, తదితరులు నూతన ఎంఈఓ భూక్య రవికుమార్ ని పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సన్మానించడం జరిగింది.

# ఆత్మకూరు ఓల్డ్ సిటీ గణేష్ మండపం వద్ద అన్నదానం

- జన్నాయికోడే పూజిత- యుగంధర్ దంపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** ఓల్డ్ సిటీ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని వద్ద కీర్తీ శేషులు స్వర్గీయ అమృతమ్మ – శంకరయ్య (మాజీ ఎంపీపీ)దంపతుల స్మారకార్థం వారి కుమారుడు జన్నాయికోడే పూజిత –యుగంధర్ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అఖిల పక్ష నాయకులు,గ్రామ ప్రజలు, భక్తులు,యువజన మండలి సభ్యులు పాల్గొని విజయవంతం చేసినందుకు ఆత్మకూరు ఓల్డ్ సిటీ గణేష్ కమిటీ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో ని ఏషియన్ రామకృష్ణ థియేటర్ లో డివిజన్ అధ్యక్షులు పస్తం లక్ష్మణ్ మండల అధ్యక్షులు మాలిక్ ఉపాధ్యక్షులు మధు ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పస్తం లక్ష్మణ్ మాలిక్ సంయుక్తంగా మాట్లాడుతూ. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలుగు సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరో గా ఎప్పటి కి ఉండాలని రాజకీయ రంగంలో ను మరింత ముందుకు పోవాలని అభిమానుల కోరికల మేరకు సినిమాలను మరిన్ని తీయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మెగాస్టార్ డివిజన్ అధ్యక్షుడు గుగులోతు రమేష్, గట్ల సతీష్,రాయిశెట్టి రాజశేఖర్,మహేందర్, గాడిపెల్లి సంతోష్,జాటోత్ నరేష్ నగేష్,రజినీకాంత్, శోభన్,ప్రవీణ్,అభిమానులు పాల్గొన్నారు

# మల్లికార్జున కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

- విష్ణు సహస్రనామాలు,లలిత సహస్రనామాలు పారాయణం



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్2:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు అనగా సోమవారం విష్ణు సహస్రనామాలు,లలిత సహస్రనామాలు పారాయణం చేయడం జరిగింది. మల్లికార్జున కాలనీ వాసుల సమక్షంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు, పెద్దలు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు. ఆరోగ్యశ్రీ ప్రదాత..చెరగని చిరునవ్వుల మరపురాని మహానేత.. స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి పవిత్రస్మృతికి ఘన నివాళులు అర్పించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

# గోకారం గ్రామంలో మహానేత స్వర్గీయ వైఎస్సార్ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గ్రామాల్లో ఘనంగా గణేశుని నిమజ్జన కార్యక్రమాలు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** రామన్నపేట మండల వ్యాప్తంగా గణేశుని పూజా కార్యక్రమాలు ఒకవైపు జరుగుతుంటే మరోవైపు నిమజ్జనలు జరుగుతూ ఉన్నాయి నవరాత్రుల్లో భాగంగా గల్లి గల్లి కి గణేశుని భజనలతో భక్తి పాటలు అద్భుతం గా ఆచరిస్తూ ఆ గణనాథుని ఘనంగా కొలుస్తూ ఉన్నారు



## విద్యార్థులకు పండ్లు పంపిణీ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంతపురి గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, బండి నాగన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల చందు,కస్తూరి వెంకటేష్,గుమ్మడి సోములు,కొరుటూరు సిద్ధులు,పల్లె రాజాలు,ఐలి శ్రీను, కొరుటూరి సతీష్,మరగని నరసయ్య,ఎండి షరీఫ్,బిట్కూరి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజానాయకుడు,ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరథుడు,దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆ మహనీయులు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## దొంతరబోయిన దైవ దినంను సన్మానించిన కళా సూర్య కల్చర్ అసోసియేషన్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన దొంతరబోయిన దైవ దినం ను కళా సూర్య కల్చర్ అసోసియేషన్ వారు పహల్గాం నరమేధానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను మట్టు పెట్టడానికి మన దేశం సైనిక వర్గాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను సన్మానించుకుంటూ త్యాగరాయ గాన సభలో కవితా గాన సింధూరంలో మాజీ సైనికులకు కవిత గాలంపై తన గాత్రం వినిపించిన నీర్నంల గ్రామానికి చెందిన మాజీ సైనికులు దొంతరమైన దైవాదినంను సన్మానించారు

## స్వర్గీయ డా.వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన రెడ్డి సంఘం జిల్లా నాయకులు నోముల రవిందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు02:** జనహృదయనేత, సంక్షేమ ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించిన రెడ్డి సంఘం జిల్లా నాయకులు ఎన్ రవిందర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి, ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం,ఆరోగ్యశ్రీ, గృహనిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్,రుణ మాఫీ వంటి సంక్షేమ పథకాల రూపకర్త, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** సకల జనుల హితదర్శి, సంక్షేమ పథకాల శిల్పి, అభివృద్ధి మార్గదర్శి, మరపురాని మహానేతదివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎగ్గిడి యాదగిరి,తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,బిసి సెల్ మండల అధ్యక్షుడు కట్టేకోల హనుమంతు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎద్దు వెంకన్న, గుండెగాని ఐలయ్య,నాగం లక్ష్మారెడ్డి,లోడి రాములు, రంగ స్వామి, కోరే మల్లేష్, బొంత అంజయ్య, కానుకుంట్ల యాదగిరి,ఉగ్గె నరేష్, వెలమకన్నె స్వామి,తవిటి వెంకన్న,పరకాల భాస్కర్,బుడిద శేఖర్,రంగ పరుషరాములు, పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో టిఎల్ఎం మేళాను ప్రారంబించిన ఎంపిడిఓ రాములు నాయక్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబందించిన టిఎల్ఎం(బోదన అభ్యాసన సామాగ్రి)మేళాను మండల వనరుల కేంద్రం ఆత్మకూరు(ఎం) నందు మండల అబివృద్ది అధికారి జే.రాములు నాయక్ ప్రారంబించడం జరిగినది .ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి మండల అబివృద్ది అధికారి మాట్లాడుతూ బోదన అభ్యాసన సామాగ్రి ద్వార విద్యార్థులు చూసి తెలుసుకోవడం ద్వార నేర్చుకున్న విషయం ఎక్కువ కాలం గుర్తుంచు కుంటారని అన్నారు. టిఎల్ఎం మేళాను ఉద్దేశించి మండల విద్యాధికారి కే.మహా దేవ రెడ్డి మాట్లాడుతూ బహుళ తరగతి బోదనలో ఉపాధ్యాయులకు బోదించడం సులువుగా ఉంటుంది అని విద్యార్థులు చక్కగా నేర్చుకుంటారని అని అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రదానోపాధ్యయులు కే.శ్రీనివాస్ రావు,ఏ.వెంకట్ రెడ్డి,పి.వెంకట్ రామ్ రెడ్డి , యం.రత్నమాల, ఏ.ధనలక్ష్మి ,ఆర్పిలు చిత్తరంజన్, రామకృష్ణ,శ్రీను,రవీందర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రదానోపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ

### కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం పోస్టపీస్ పక్క సందులో శ్రీనగర్ వాసులు నిర్వహించిన గణపతి నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,దొడ్డ విజయ్,మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, మెర్గు విజయ్,మునిని శ్రీనివాస్,రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,డాక్టర్ పార్థు,వజ్రాల శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,కొల్లి ఛిన్న సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దియాన్ని జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్లో జరిగిన అల్వల పల్లవి సాయికుమార్ కుమార్తె దియాన్ని జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన డిసిసిబి జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్, సింగారం తాజామాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ,ఆత్మకూరు బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో,ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాళేశ్వరంపైన కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా రాయగిరి మోత్కూర్ రహదారిపై ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తూ సిబిఐకి అప్పగించి కెసిఆర్ పై కేసులు పెట్టాలని చూస్తే ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనీసం రైతులకు యూరియా ఇవ్వలేని దుర్మార్గమైన పాలన రేవంత్ రెడ్డి పాలన అని అన్నారు.పరిపాలన చేతకాని దద్దమ్మ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరే బిక్షపతి,బీసు ధనలక్ష్మి,మామిడి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల్లి శంకర్,అబ్బ సాయిలు, బూడిద రాములు,కోడిమ్యాల యాదగిరిగౌడ్,సోలిపురం అరుణ, అజీముద్దీన్,కాలే మల్లేశం, నాయిని నరసింహారెడ్డి,శశికళ, ఎలగందుల విజయ్,దుంప పరుశురాం,మచ్చ నగేష్, పరుశరాములు,వెంకట్ రెడ్డి,రంగ సత్యనారాయణ,నాతి స్వామి, నాతి రాజు,మజ్జిగ రాంబాబు, మాద సత్తయ్య,గట్టు శంకర్ బూడిద వెంకన్న,కొమ్మరాజుల శ్రీను,లోడి మధు,గట్టు విశాల్ మరియు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత డా.వైఎస్సార్ వర్ధంతి ఘన నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మంగళవారం రోజున డా.వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి ప్రజల హృదయాల్లోపల చెరగని ముద్ర(సంతకంచేసిన)వేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్,భరత్ గౌడ్,మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్, గుండు నరసింహ గౌడ్,ఉపాధ్యక్షులు కౌకుంట్ల బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు పచ్చిమట్ల మనోజ్ గౌడ్,గాంధీ,జాంగిర్,కూరగాయల కృష్ణ,నువ్వుల రమేష్, కరణ్ గౌడ్, సలాం,శేఖర్,తదితర మండల్ టౌన్ నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికార స్వగృహంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలన్నారు. పేద ప్రజలకు మేలు చేయాలనే తపన మాటకు కట్టుబడే మనస్తత్వం ఆప్యాయత కలబోసిన దరహాసం వైఎస్సార్ సొంతమన్నారు.నేడు ఆ మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగిందన్నారు.

## లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

### మొమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేసిన ములుగు లయన్స్ క్లబ్





**తొలిఅక్షరం/ములుగు,సెప్టెంబర్ 02:** ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అంద జేశారు.దఈ కార్యక్ర మానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాం రెడ్డి,లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి, లయన్ కొండి సాంబశివ, లయన్ సోమ నరసయ్య లయన్ జగన్,లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్నేహ సంఘాల సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం

- మండల సమైక్య కార్యదర్శి శ్రీమతి రేణుక



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సమాఖ్య కార్యాలయంలో స్నేహ సంఘాల మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం మండల సమాఖ్య కార్యదర్శి శ్రీమతి రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కిశోర బాలికల సమస్యలు మరియు వారికి కావాల్సిన రిక్వైర్మెంట్స్ గురించి అదేవిధంగా కిషోర్ బాలికల సమావేశాలలో డిపార్ట్మెంట్ వారిగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. మాదాకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ తాసిల్దార్ వేముల రాజ్ కుమార్ , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎస్సై మహేందర్ రెడ్డి , డి పి ఎం శ్రీ అనిల్ కుమార్ , ఎంఈఓ భూక్య రవికుమార్ , ఏపిఎంలు కిరణ్ కుమార్, ఎంపీ ఓ , ఏపీఓ జాకబ్, రాజు, మెడికల్ ఆఫీసర్ శ్రీమతి మౌనిక , ఐసిడిఎస్ సూపర్వైజర్లు హేమలత, భాగ్య, నజ్మా బేగం , సీసీలు, వివోఏలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య అధ్యక్షతన జరిగిందిమండల ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారు చాలీచాలని జీతాలతో బతుకులు భారంగా మారాయి మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు వారికి వెంటనే జీతాలు చెల్లించాలి గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేని వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలి కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలి 51 జీవోలు రద్దు చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి మల్టీపర్పస్ విధానాన్నికాకుండా రంగాలవారీగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల వేతనం ఇవ్వాలి ఈ కార్యక్రమంలో మహిళకు కన్వీనర్ మంచాల రేణుక చిన్న లచ్చి స్వామి ఉప్పునూత నరసింహ బొడ్డు సాలయ్య చిత్రకంటి శోభ గాదే ముత్తమ్మ జింక లక్ష్మమ్మ ములకలపల్లి జయమ్మ మట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేటలో మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సుభాష్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం డి.జమీరుద్దీన్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఫీజు రీయంబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంట్ రైతు రుణమాఫీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు ఉమ్మడి రాష్ట్రంలో మహానేతని కోల్పోవడం బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ గోదాసు పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్ మహమ్మద్ నాసర్ జెల్లా వెంకటేశం సాల్వేర్ లింగం మొహమ్మద్ అక్రం అప్పం లక్ష్మీ నారాయణ కొత్తపల్లి అబ్రహం కుమార్ కోట సుధాకర్ గొలుసుల ప్రసాద్ కొమ్ము శేఖర్ గోదాసు శీను మహమ్మద్ రిజ్వాన్ ఉపేందర్ విష్ణు అంజయ్య మొహమ్మద్ జమాలుద్దీన్ రుద్రాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## తోగుంట శివారు భూములు మునుగుతున్నయ్..

### తూముషెట్టర్ మరమ్మతు చేయించాలని రైతుల వేడుకోలు





**తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 02:** ములుగు జిల్లా కేంద్రం శివారులోని తోగుంట చెరువు నీళు భారీ వర్షాలకు నిండిపోయి శివారులో ఉన్న భూములు మునిగిపోయాయని, తూము షెట్టర్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పలువురు రైతులు తూము షెట్టర్ తెరిచేందుకు ప్రయత్నించారు. అయినా పనిచేయకపోవడంతో వెనుదిరిగారు. గత నాలుగు రోజులుగా ములుగులో భారీ వర్షాలు కురియగా లోకం చెరువు కాలువ నీటితోపాటు వర్షపు నీరు పెరిగిపోయి తోగుంటశివారులో సుమారు 30ఎకరాల మేర నీట మునిగినట్లు రైతులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులకు విన్నవించినా తూము షెట్టర్ ను మరమ్మతు చేయించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఏడాది వేసవి ముగిసే సమయంలో తూముల షెట్టర్లకు మరమ్మతు చేయించాల్సిన ఆఫీసర్లు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈపరిస్థితి నెలకొందన్నారు. శివారులోని కొంత ప్రాంతం నాట్లు వేయగా నీట మునిగి మురిగిపోయే దశకు చేరుకుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి షెట్టర్ రిపేర్ చేయించి నీటిని విడుదల చేసి పంటపొలాలను కాపాడాలని రైతులు కోరారు. రైతులు గొర్రె అంకూస్, ఒజ్జల లింగయ్య, గొర్రె శ్రీను, కోడూరి రవి, సీహెచ్. లింగయ్య, పోరిక సారయ్య, నన్నెబోయిన లింగన్న, దూడబోయిన రామస్వామి, మధు, లక్ష్మయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతనవిద్యాశాఖ అధికారి భూక్య రవికుమార్‌ని సన్మానించిన త్రస్మ అధ్యక్షులు విద్యోదయ విద్యాసంస్థల అధినేత చల్లా నాగార్జున్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతన మండల విద్యాశాఖ అధికారి గా భూక్య రవికుమార్ నియమితులైనారు. వీరు ప్రస్తుతం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చంద్రుగొండ యందు పి,జి, హెచ్,ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు నెక్కొండ మండలం నోడల్ ఆఫీసర్ గా నియమించబడ్డారు. వీరి యొక్క ఫస్ట్ అపాయింట్మెంట్ 17. 10.2002 పి జి హెచ్ ఎం గా ప్రమోషన్, 31.1.2009న జరిగింది. నోడల్ ఆఫీసర్గా 21. 9. 2023న నియామకాలు జరిగినవి. ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రవేట్ విద్యా సంస్థల అధ్యక్షులు చల్లా నాగార్జున్ రెడ్డి, కోడూరు అశోక్ కుమార్, తోపనపల్లి మురళి, చంద్రుగొండ క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్, యాజమాన్యం పి సుమన్, సదానందం, సంపత్, రమేష్,సూరయ్య,రాజమౌళి ,తదితరులు నూతన ఎంఈఓ భూక్య రవికుమార్ ని పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సన్మానించడం జరిగింది.

## మండల నూతన విద్యాశాఖ అధికారికీ సన్మానం

### పిఆర్‌టియు నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల విద్యాధికారిగా పదవి విరమణ పొందిన రత్నమాల వారి స్థానంలో చంద్రుగొండ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న భూక్యా రవికుమార్ సెప్టెంబరు ఒకటో తేదీన నెక్కొండ మండల విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియామకం పొందిన మండల విద్యాధికారి రవికుమార్ ని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తానని,అదేవిధంగా ఉపాధ్యాయులకు తమ యొక్క విధుల నిర్వహణలో తగిన సలహాలు సూచనలు ఇస్తానని మండల విద్యాశాఖ పక్షాన ఉపాధ్యాయులకు తెలియజేయుచున్నాను. ఉపాధ్యాయులందరూ చక్కగా తమ విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయులను కోరారు.అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నెక్కొండ మండల అధ్యక్షులు మాలోత్ ప్రతాప్ సింగ్,మరియురాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు గురిజాల శ్రీధర్ రెడ్డి,అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్,రవి, ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుకన్య,శ్రీదేవి, శ్రీనాథ్,సుధాకర్ రెడ్డి, విజయభాస్కర్,మండల కార్యవర్గ సభ్యులు ఐలయ్య,బిక్షపతి, నాగరాజు,వీరన్న,యాకు, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, దయాకర్, ఉపాధ్యాయులు రామస్వామి, శ్రీనివాస్,శ్యామ్,నరేందర్,రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

- కొడవటూరు - యాదగిరి గుట్ట వయా రఘునాథ్ పురం
- నిజామాబాద్ - యాదగిరిగుట్ట మార్గాలలో విద్యార్థుల కోసం
- ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:**ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మీడియాతో మాట్లాడుతూ కొడవటూరు– యాదగిరిగుట్ట బస్సు టెండరు అయిపోయిందని బస్సు ఆ రూట్లలో నడవడం లేదు దీని వలన కొలనుపాక,రాఘవాపురం, కాచారం,కమటంగూడెం, రఘునాధపురం నుండి ఆలేరుకు చదువుకునే విద్యార్థులు,పని కోసం గ్రామాల నుండి ప్రజలు సుమారు 200 మంది ప్రయాణిస్తారు. బస్సు క్యాన్సెల్ అవ్వడంతో రఘునాథపురం నుండి భువనగిరికి వెళ్లి తిరిగి ఆలేరుకు వచ్చి ఆలస్యంగా కళాశాలలకు వెళ్తున్నారు. దీనివలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊరిలోకి బస్సు రాకపోవడంతో వారు విద్యకు దూరం అవుతారు. కావున యాదగిరిగుట్ట డిఎం స్పందించి బస్సును పునరుద్ధరించాలని కోరుతున్నాము. లేని యెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## ఇప్పటికైనా కళ్ళు తెరిచింది కాంగ్రెస్ పార్టీ

**కాళేశ్వరం పై విచారణ సీబీఐ కి ఇవ్వమని బీజేపీ ముందునుంచి చెప్తుంది**

**కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దండుకున్నారు, గత పాలకులు**

**కేసీఆర్, కేసీఆర్ కుటుంబసభ్యులు అందరూ తెలంగాణా ను గంపగుత్తల దోచుకున్నారు**

**ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 02:** గతంలో తెలంగాణా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ మరియు అతని కుటుంబ సభ్యులు, ఈ రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర ఖజానాను వివిధ రకాలుగా దోచుకున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్ని కార్పొరేషన్ ల నుండి నిధులు మళ్లించి అన్ని కార్పొరేషన్ లను కాలి చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని మండి పడ్డారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయడం సమర్థిస్తున్నామని కానీ గతంలోనే సీబీఐ కి ఇచ్చిఉంటే ఇంకా తొందరగా విచారణ జరిగేదని అభిప్రాయ పడ్డారు. కానీ ప్రజా సొమ్ము ను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబసభ్యులు ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించుకున్నారని,కానీ ముున్ముందు ఇలాంటి అవినీతి జరగకుండా ఉండాలంటే వారికి చట్టపరంగా శిక్షపడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు కాళేశ్వరం విషయంలో సీబీఐ ఇవ్వడం పై సొంతింట్లో కుంపటి మొదలైందని అభిప్రాయ పడ్డారు.

## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా బియ్యం అందచేత






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 3,8వ వార్డుల్లో గుడ్లకుంట్ల శ్రీనివాస్,శ్యామల రాజేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. మంగళవారం రోజు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,ఎగ్గిడి శ్రీశైలం,పాము అనిత, శివ,వల్లపు ఉప్పలయ్య, జూకంటి సంపత్,2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కలకుంట్ల లోకేష్,7 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాసుల భాస్కర్,బాల్దే రాములు,కంసాని మహేష్, బరిగె శ్రీనివాస్, మెరుగు శ్రీధర్, గడ్డమీద సాయినాథ్,పాల్గొన్నారు.

## మృతుడు ఎండీ అంకేష వలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన జనగామ ఉపేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన ఎండీ నవోన వారి అన్న ఎండీ అంకేష వలి వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి,ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య,వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య,ఆలేరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గ్యాదపాక దీప, గాజుల దశరత,దారా బాలస్వామి,గ్యాదపాక యాదగిరి, గాజుల కర్ణాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** రామన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు త్వర త్వరగా ఇండ్లను పూర్తి చేయాలని తెలిపినారు అనంతరం రామన్నపేట ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు కావలసిన క్రీడా సామాగ్రిని అందించినారు రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ఎంపిఓ వార్డెన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యక్ష నిఘా : వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు




**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్ 2:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం లో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ప్రత్యక్షంగా భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నిమజ్జన రథాలపై వచ్చే భక్తులకు నిమజ్జన ప్రదేశంలో అంతరాయం కలగకుండా ఎస్ ఐ డి వెంకటేశ్వర్లు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు,నిమజ్జనం అనంతరం భక్తులు జాగ్రత్తగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు భద్రత ఏర్పాట్లను గమనించిన ప్రజలు భక్తులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు

## హనుమాన్ వాడలో గణనాథునికి పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా బోనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏవి కిరణ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేసినందుకు కృతజ్ఞతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** బిఆర్ఎస్ పార్టీకి నష్టం చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు కృతజ్ఞతలు ఆత్మకూరు(ఎం) బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి. పార్టీలో పదవులు అనుభవించి కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తుంది. కవిత అందుకనే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు మంచి నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల మహిళా విభాగం నాయకురాలు బిసు ధనలక్ష్మి , నాయనీ శశికళ, మల్లమ్మ , నవనీత,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబర్ 02:** జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు (ఎం)మండలానికి చెందిన గడ్డం నాగరాజును నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి సోమవారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు.



# షాద్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



### కాలేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

### ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐ కి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?

### కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మండిపాటు

### షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 02:** తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాలేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తేలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు డాక్టర్ వైయస్సార్

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

### షాద్ నగర్‌లో వైయస్సార్ కు ఘన నివాళులు.

### కాంగ్రెస్ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 02:** సంక్షేమ పథకాలకు ఆధ్యుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజాసేవకు అంకితమైన వైఎస్ఆర్ స్ఫూర్తి కి వందనమని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైస్సార్ అందించిన సేవలు నేటికీ ప్రజల స్మృతిలో నిలిచి ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు, పేదలకు, విద్యార్థులకు ఆయన అందించిన సేవలు అమోఘమని అన్నారు.?వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని, ఇది ఆనాటి రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగించిందన్నారు. అంతేకాకుండా, వ్యవసాయ రుణాలను మాఫీ చేసి, లక్షలాది మంది రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించారన్నారు. ?పేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఈ పథకం ద్వారా, పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందే అవకాశం లభించిందన్నారు. ఇది ఎందరో నిరుపేద కుటుంబాలకు ప్రాణదాతగా నిలిచిందని ఆయన కొనియాడారు. ?ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించి వేలాది మంది విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే విధంగా వైస్సార్ కృషి చేశారన్నారు. ఇందిరమ్మ పథకం కింద లక్షలాది మంది నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చి, వారికి సొంత గూడు కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఒక నాయకుడిగా కాకుండా, ప్రజల మనిషిగా, వారి గుండెల్లో మహానేతగా నిలిచిపోయారని. వైఎస్సార్ అందించిన సేవలు, ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శనీయమన్నారు. వైస్సార్ స్ఫూర్తి తో నేడు ముఖ్యమంత్రి సహితం ప్రజలు మెచ్చిన పాలన అదజేస్తున్నారని, అతి కొద్ది కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గత పాలకులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ను అప్పులా కుప్పగా మార్చి, రాష్టాన్ని పూర్తిగా దోచుకున్నారని మాజీ సీఎం కెసిఆర్ పాలనను ఆయన ఎండగట్టారు. కెసిఆర్ ముద్దుల కూతురే నేడు వారి పార్టీ చేసిన తప్పులను ఎండగడుతూ ప్రజలకు తెలియజేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ మోసాన్ని గమనించాలని ఆయన సూచించారు. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రఘు, దంగు శ్రీను, కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## మహిళా మణులకు మాట ఇచ్చా... నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్న... షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- 7వ వార్డులో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళామణులు
- హాజరైన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 02:** మహిళా మణులకు మాటిచ్చా.. రేషన్ పరేషాన్ తీరుస్తానని.. నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్నానని, వారి అభీష్టం మేరకు 7వ వార్డులో నూతన రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ వార్డులోని న్యూ భాగ్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు రేషన్ బియ్యం అందజేశారు. అంతకముందు కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ కొప్పునూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మహిళలు, కాలనీ వాసులు శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ఏడవ వార్డులో పర్యటించిన నాకు స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న రేషన్ కష్టాలను వివరించారని, వారి కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చానని, ఆ మాటను నేడు నెరవేర్చుకుంటూ రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. గత పది ఏళ్లలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ప్రజలు తీవ్ర అవస్థలు తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని, ప్రజల సమస్యలను తీర్చడంలోనే నిజమైన ఆనందం ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం సమస్యలను తీర్చడంలో ముందుంటానని, కాలనీలోని అవసరాలను మీ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న కొప్పునూరి ప్రవీణ్ ద్వారా తెలియజేయొచ్చు అని ఆయన మహిళలకు సూచించారు. వార్డు అభివృద్ధికి సుమారు 4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కర్ణాకర్, సుదర్శన్, కాలనీవాసులు మంచిరేవుల అశోక్, కుమ్మరి శ్రీశైలం, కాంతయ్య, దాసరి నరేష్, విభూతి, వినోద్, డీసీఎం రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకుందాం.!

- అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం.
- కమ్మధనంలో అంగరంగ వైభవంగా గణపతి పూజా కార్యక్రమాలు.!
- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ దంపతులు.!



**తొలి అక్షరం/ఫరూక్ నగర్ రూరల్,సెప్టెంబర్ 02:** సంస్కృతి,సాంప్రదాయాలను వర్ధిల్లాలంటే హిందూ వులం అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కమ్మధనం గ్రామానికి చెందిన బొమ్మా అంజయ్య గౌడ్...ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మాజి ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మా అరుణమ్మ అంజయ్య గౌడ్ దంపతులు,కుమారుడు వేణుగోపాల్ గౌడ్,వర్షిక,మనవడు రేవంత్ గౌడ్ లతో కలసి పూజారి నల్లాన్ చక్రవర్తులు విక్రమార్కచార్యులు అరుణ అంజయ్య గౌడ్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉంద్రాల్లా గణనాధుని నవరాత్రి ఉత్సవాలను భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.రోజుకో భక్తులు ప్రత్యేక పూజలతో వినాయకుడి సేవలో తరిస్తూన్నారు.పలు గ్రామాల్లో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేస్తూ అటు భగవంతుడి సేవలో ఇటు భక్తుల సేవలో తరిస్తున్నారు.అనంతరం బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ,,,విగ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామం,మండలం, నియోజకవర్గం,రాష్ట్రం,దేశం ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.హిందూవుల ఆరాధ్య దైవాలను భక్తితో పూజించడం తో పాటు మన దేశ పట్టుకొమ్మలైన ఈ సాంప్రదాయాలను పండుగలను కులాల కతీతంగా అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. గ్రామాల్లో మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ అన్నారు.ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నయ్య, మాజి సర్పంచ్ నర్సింలు,గులాబీ శ్రీను,కె.నర్సింలు డి.రాజు,డి నవీన్,సి.శేఖర్,గ్రామ యువకులు,మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెడికల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ పొంగులేటి ,వేం నరేందర్ రెడ్డి








**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2:** మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రెవెన్యూ,హౌసింగ్ – సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్,నర్సింగ్ కాలేజ్,50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బాలుల, హాస్టల్ ప్రారంభించి,మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి,స్వాతి, ప్రకాష్ పాండే, వైదేహి వర్మ, అనీషా,యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు,ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్రఅటవీ,దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును ఆపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ,రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ, దేవదాయ శాఖ మంత్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్,డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్,వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.రవి రాథోడ్, డిస్టిక్ కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ చింత రమేష్, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓకి వినతి






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజున తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపిడిఓ జే రాములు నాయక్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తమ సమస్యలపైన ఇచ్చిన వినతిపత్రాన్ని పై అధికారులకు తెలియజేస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

# సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకుందాం.!

**అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం.**

**షాద్ నగర్ పద్మావతి కాలనీలో అంగరంగ వైభవంగా గణపతి పూజా కార్యక్రమాలు..**

**అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం జి. అభినవ్..!**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 02:** సంస్కృతి, సాంప్రదాయాలను వర్ధిల్లాలంటే హిందూవులం అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ పిలుపునిచ్చారు. కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం షాద్ నగర్ డాక్యుమెంటేషన్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్... షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ రోజు వినాయకుని మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణానికి చెందిన డాక్యుమెంటేషన్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినవ్ సొంతంగా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,విఘ్నేశ్వరుని ఆశీస్సులు షాద్ నగర్ నియోజవర్గం,రాష్ట్రం,దేశం ప్రజలపై ఉండాలని కోరారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం పట్ల పద్మావతి కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ వినాయక మండపం సభ్యులు శ్రీనాథ్, వేణు గోపాల్, కృష్ణ తేజ, అమన్, అనుజ్, ప్రవీణ్, గణేష్, అజయ్, రిశ్వంత్, సాత్విక్, విశ్వ తేజ, సోహం సింగ్, పద్మావతి కాలనీ వాసులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ అక్రమ కేసులు ఎత్తివేయాలి

**సిపిఐ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2:** మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఆర్టీసీ ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలపైన పెట్టిన ఆర్టీసీ అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కోర్టుకు హాజరైనారు.సిపిఐ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా పాల్గొని అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తల పైన నాటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిన సందర్భంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో హాజరైనారు. ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సిపిఐ పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, ఎండి ఫాతిమా, వెలుగుశ్రావణ్ ,కూరాకులపాల్ ,మందశంకర్ ,ఎర్రోజుపద్మ ,ఎండి. షంషీర్, వినోద, తండ మాధవి హలీమా, రమా, నూకల ఐలయ్య,బాలాజీ, సత్యం, జీలకర్ర పవన్ మోతే సాయి కందుకూరు లక్ష్మీనరస్సు, రామ్ నర్సు, లాలు తదితరులు పాల్గొన్నారు.

# దిగుమతులపై సుంకాలు తగ్గించడం సిగ్గుచేటు


**ప్రతి దిగుమతులపై బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 11% సుంకాలు తగ్గించడం సామ్రాజ్యవాద దేశాలకు తల ఒగ్గడమే.... ఎస్ కే యం**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 02:** సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కె ఎం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కమిటీ సమావేశం కామ్రేడ్ కనుమంత రెడ్డి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్కేయం జిల్లా కమిటీ కన్వీనర్ గుజ్జు దేవేందర్ పాల్గొని మాట్లాడుతూఇటీవల కాలంలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పత్తి దిగుబడులపై 11 శాతం సుంకాలను తగ్గించిందని దీనివలన భారతదేశంలో విస్తృతంగా పండిస్తున్న పత్తి రైతులకు గుడ్డలు పెట్టు లాంటిదని దీనివలన పత్తి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని దీనిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పత్తి రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ సామ్రాజ్యవాద దేశాల దిగుమతులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా వాళ్ళ పాద సేవ చేస్తున్నాడని వాళ్లకు తల ఒగ్గి ఇలాంటి రైతు వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్నాడని దీనిని ఎండగట్టడం కోసం ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీలు ఆందోళన దేశవ్యాప్తంగా నిర్వహించడం కోసం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ప్రధాన డిమాండ్లు ఒకటి పత్తి దిగుమతులపై తగ్గించిన 11% సుంకాలను వెంటనే ఎత్తివేయాలి.పత్తి ఒక కింటాలుకు పదివేల 75 రూపాయలు చొప్పున చెల్లించాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ మొత్తం పత్తిని సిసిఐ నే కొనుగోలు చేయాలి.రైతులందరి రుణమాఫీలను ఏకకాలంలో వెంటనే మాఫీ చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతుకు 25 లక్షల ఎక్స్గ్రేషియాను చెల్లించాలని తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాలని రాష్ట్రాలను నిందించడం వరకే కేంద్రం పనిగా ఉందని ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మానుకోవాలని లేనట్లయితే ఎస్ కె ఎం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఇప్పటికే నిర్ణయాలు తీసుకోవడం జరిగినది.సెప్టెంబర్ మూడవ తేదీ అన్ని మండల కేంద్రాలలో ఎస్ కే యం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించుకుంటూ తహసిల్దారులకు పత్తి రైతుల సమస్యలపై వినతి పత్రాలు అందజేయాలి సెప్టెంబరు నాలుగు నుండి తొమ్మిది వరకు గ్రామాలలో విస్తృతంగా పత్తి రైతులతో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామపంచాయతీలలో కార్యదర్శిలకు పత్తి రైతులతో వినతి పత్రాలు అందజేయాలి.సెప్టెంబర్ 10వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీని చేపట్టాలని ఉమ్మడి జిల్లాలలో పత్తి రైతులతో ప్రాంతీయ సదస్సులు నిర్వహించాలని పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో ములుకూరు జగ్గన్న, నల్లపు సుధాకర్, మేక వీరన్న, కనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆవుల కట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**పలు వినాయక మండపాలలో పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 02:** విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుందన్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని పలు కాలనీలలో మరియు కొత్తూరు తండా వినాయక మండపాలలో పూజా మరియు అన్న ప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పిల్లి శారదా శేఖర్,జూపల్లి కౌసల్య శంకర్, శ్రీనివాస్ గౌడ్,మానస యాదగిరి,పాలమకుల చెన్నయ్య,కొత్తూరు కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాదారం నర్సిములు గౌడ్, నాయకులు రఘునాథ యాదవ్,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, చీపిరి రవి యాదవ్, అల్లాడ శేఖర్,నందారం అశోక్, ఉడుత శ్రీను,బిక్షపతి,మురళి యాదవ్,దినేష్ సాగర్,శివ చారి చెరుకు శివ,పాండు,పిల్లి సాయి,రవి,రామ్ నగర్ లడ్డు,గోపాల్ గౌడ్,వెంకటేష్,రాము, సాయి,శివ,రవి నాయక్, అంజి నాయక్,గుట్ట రాజు,అన్వారీ రాజు,రాజు ముదిరాజ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామంలో తోల్పునూరి శారదమ్మ భాషయ్య జ్ఞాపకార్ధం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామ మాజీ వార్డ్ మెంబర్ తోల్పునూరి చంద్రశేఖర్–కవిత దంపతులు అన్న వితరణ కార్యక్రమం తోల్పునూరి శారదమ్మ భాషయ్య జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేసినారు వీరి కుమారుడైన చంద్రశేఖర్ ను గ్రామ ప్రజలు అభినందించినారు నేటికీ తల్లిదండ్రులను మర్చిపోతున్న కాలంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను అనాధాశ్రమంలో ఏర్పాటు చేస్తున్న కాలంలో వారి తల్లిదండ్రులను గుర్తుకు చేసుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలకు అన్న వితరణ కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయమని తెలిపినారు



# శ్రీ రామక్రిష్ణ నూతన జనరల్ హాస్పిటల్ ప్రారంభం

**• మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నీరు పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే తమ లక్ష్యం: • డాక్టర్ సంపత్, డాక్టర్ బోడా రమేష్ నాయక్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ సంపత్ డాక్టర్ బోడ రమేష్ నాయక్ శ్రీ రామకృష్ణ జనరల్ హాస్పిటల్ పట్టణంలోని తొర్రూర్ బస్టాండ్ పందరినాథ్ కాంప్లెక్స్ లో మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రారంభించిన రిటైర్డ్ ఫారెస్ట్ జిల్లా అధికారి కర్ణావత్ వెంకన్న,ధార వెంకటేశ్వరరావు,మూల గుండ్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో వైద్య అతి తక్కువ ధరలకు కార్పొరేటు వైద్యం అందించడం కోసమే హాస్పిటల్ ప్రారంభించామని నేడు వైద్య ఖర్చులు కార్పొరేటర్ హాస్పిటల్లో లక్షల్లో ఉన్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రైవేట్ హాస్పిటల్ లో కూడా అతి తక్కువ ఖర్చుతో వైద్యం ఇస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్,సేవాలాల్ మహిళా సేన రాష్ట్ర. ఉపాధ్యక్షురాలు బానోతు వనిత బాబు,తోట మల్లయ్య,జిల్లా కార్యదర్శి బానోతు నరేందర్ నాయక్ ,సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి బోడ సుమన్ నాయక్ , కెలోత్ మల్సూర్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల కంబాలపల్లికి డిజిటల్ టీవీని బహుకరించిన పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2:** శివకోటి నర్సయ్య జ్ఞాపకర్థం కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి రామా సహాయం శ్రీధర్ రెడ్డి చౌరవతో కొలిశెట్టి సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ప్రధానోపాధ్యయులు గుగులోత్ లక్ష్మి కి డిజిటల్ టీవీ ని అందించడం జరిగినది. ఈ సందర్భంగా కంబాలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డోలి గిరిజ మాట్లాడుతూ పాఠశాలలో ఏఐ తరగతులకు మరియు డిజిటల్ తరగతుల బోధనకు ఉపయోగపడే స్మార్ట్ టీవీ ని బహుకరించడం ఆదర్శనీయం అని. ఇది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్మార్ట్ టీవీ ద్వారా పిల్లలు ప్లే వే మెథడ్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటూ నేర్చుకోగలరని మరియు డిజిటల్ తరగతుల ద్వారా పాఠ్యాంశాలను క్షుణ్ణంగా స్పష్టంగా అర్థం చేసుకోగలరని మరియు ప్రభుత్వము ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ తరగతులకు కూడా స్మార్ట్ టీవీ ఎంతో ఉపయోగపడుతుందని అన్ని తరగతులకు సంబంధించిన గణిత మరియు భాషా సామర్థ్యాలను సాధించగలరు. తరగతి సామర్థ్యాలను సంపూర్ణంగా సాధించగలరని అన్నారు . అంతేకాకుండా పరిసరాల విజ్ఞానముకు సంబంధించిన కీలక అంశాలను దృశ్య రూపంలో చూపించడం ద్వారా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మి మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ టీవీ ని బహుకరించిన శివకోటి వెంకటాచారి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి రవి, సిహెచ్ శ్రీజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలివేలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పండ్ల తోటలలో పండు ఈగ నివారణ చర్యలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2:** మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు, ఇనుగుర్తి, దంతాలపల్లి, తొర్రూరు తదితర మండలాల్లో సాగు లో ఉన్న పలు ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా జామ, తీగ జాతి కూరగాయలు, మామిడి తదితర పంటలలో పండు ఈగ ఆశించి, నష్టం చేస్తుందని, నివారణకు వేపనూనె కలిపి సిఫార్సు చేసిన రసాయన మందులు పిచికారి తో పాటు, పండు ఈగ ఎరలు, ఆకర్ష్ జెల్ లాంటి పద్ధతులు పాటించి సమర్థవంతంగా నివారించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు నర్సయ్య, సంతోష్, బిందు సేద్య జిల్లా కోఆర్డినేటింగ్ బాధ్యులు, అశోక్, గడ్డం.ప్రసాద్ బాబు,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి గణపయ్య.. మమ్మేల రావయ్య..

**• స్వర్ణ గిరి గణపతి వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు..**

**• గణపయ్య సమాజానికి శాంతిని అందించాలి: ఎమ్మెల్యే**

**• ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 02:** స్వర్ణ గిరి గణపయ్య.. మమ్మేల రావయ్య.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భక్తితో స్వామిని కొలిచారు.. స్థానిక వెంకటేశ్వర థియేటర్ కాంపౌండ్ లో ఏర్పాటుచేసిన స్వర్ణ గిరి గణపయ్యను మంగళవారం ఆయన సందర్శించారు. షాద్ నగర్ పట్టణంలోనే నెంబర్ వన్ గా, సర్వాంగ సుందరంగా ఈ గణేష్ మండపాన్ని తయారు చేశారు. చూడ చక్కని విగ్రహాన్ని నిర్వాహకులు ప్రతిష్టించాలి.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నవరాత్రుల ఉత్సవాలు ప్రజలలో శాంతిని నిలిపి వారికి సకల కోరికలు తీర్చాలని ఆకాంక్షించారు. షాద్ నగర్ లో గతంలో ఎప్పుడూ లేని విధంగా అత్యద్భుతంగా ఇక్కడ వినాయకుడిని ప్రతిష్టించారని అభినందించారు.స్థల యజమాని బెజవాడ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, వివేకానంద సేవ సమితి నిర్వాహకులు సాయి వెంకట్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు షేక్ రోషన్, యశ్వంత్, వంశీ, శివ, చరణ్ గౌడ్, శశాంక్, సందీప్, మనోజ్, సందీప్ యాదవ్, శరత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో సంవత్సరం నరలోనే రెండు సీసీ రోడ్లు వెయించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న అడిగిన వెంటనే ఆలేరు పట్టణం 7వ వార్డ్ సిల్క్ నగర్లో కాంగ్రెస్ పార్టీ వచ్చిన సంవత్సరంనరలోనే రెండు సీసీ రోడ్లు వేయించడం జరిగింది.ఈ యొక్క వార్డులో వున్నా మార్కండేయ మరియు సిల్క్ నగర్ అన్ని గల్లీల్లో సిసి రోడ్లకు ఎస్టిమేట్ కూడా తీసుకోవడం జరిగింది.ఇది ప్రజా ప్రభుత్వం అన్ని పనులు జరుగుతాయి. కొందరు బిఆర్ఎస్ నాయకులు సిసి రోడ్ల గురించి పేపర్లో పేరు కోసం మాట్లాడుతున్నారు. సిసి రోడ్లమీద మీకు చిత్తశుద్ధి ఉంటే గత పది సంవత్సరాల నుండి మీరు సిల్క్ నగర్ మరియు మార్కండేయ కాలనీలో ఏమి చేశారో చూపెట్టండి. మీరు అధికారంలో ఉండి ఎందుకు వేయలేకపోయారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్కడి ప్రజలే మీకు బుద్ధి చెప్తారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకుంటే బాగుంటుంది.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,7 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కాసుల భాస్కర్, కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్స్వామి అనిత, శివ,పల్లెపు ఉప్పలయ్య,కంసాని మహేష్, మెరుగు శ్రీధర్,గడ్డమీద సాయినాథ్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి

**ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి**

**వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 02:** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయక పోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందు బాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజుల పాటు (సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. వడ్డేపల్లి లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడు తుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హన్మకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ మరణం తీరని లోటు - కాంగ్రెస్ నాయకులు...

**- ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు.**





**తొలి అక్షరం/హుజురాబాద్,సెప్టెంబర్02:** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల వల్ల పేద ప్రజలు, విద్యార్థులు ఎంతో లబ్ధి పొందారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వైఎస్సార్ తరహాలోనే సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని, రాబోయే 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.సందమల్ల నరేష్, దుబాసిబాబు, బత్తిని రవిందర్ గౌడ్, సందమల్ల బాబు, కె.ఆర్ భిక్షపతి, జంగ అనిల్, రవి యాదవ్, ముక్క రవితేజ,గద్దల కార్తికేయ, వరుణ్, తిరుపతి, సాయి, చరణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ సదుపాయం మెరుగు పరచిన సాయి చరణ్ గౌడ్

**తొలి అక్షరం/సంగారెడ్డి సెప్టెంబర్ 02 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో కుమ్మరి కుంట చెరువులో విద్యుత్ సదుపాయం మెరుగుపరిచేందుకు తన సొంత నిధులతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసిన యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్.వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల భద్రతపట్ల తన కర్తవ్యబద్ధతను మరోసారి చాటుకున్నారు.ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుంటూ, సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా నిలుస్తున్న పటాన్ చెరువు నియోజకవర్గం యువ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్.

# పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదానం.

**- ఫౌండేషన్ చైర్మన్.డా.పిలుట్ల స్వామి, అన్నదాత పిల్లుట్ల కృష్ణ**





**తొలి అక్షరం/సంగారెడ్డి సెప్టెంబర్ 02 :** మెదక్ జిల్లా శివంపేట మండలం పెద్ద గొట్టిముక్కల గ్రామంలో మంగళవారం రోజున పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,గణపతి పూజలో పద్మావతి స్వామి పిలుట్ల ఫౌండేషన్ సభ్యులు పిల్లుట్ల కృష్ణ మాట్లాడుతూ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని ప్రజలందరూ బాగుండాలని కోరుకోవడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.